'పది'లో విద్యార్థుల ప్రభంజనం

క్లుప్తంగా

అనవసరంగా రాత్రి సంచరిస్తే చర్యలు



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: రాత్రి సమయంలో అనవసరంగా తిరిగితే చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ చబుత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలో రోడ్లపై అనవసరంగా తిరుగుతున్న వంద మంది యువకులకు పోలీసుస్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐలు సునీల్ కుమార్, కరుణాకర్‌రావు, ఫణిధర్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు వెంకటి, మురళి, శ్రీపాల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' ఇండ్ల సర్వే

ఇచ్చోడ: మండలంలో బుధవారం ముఖరా(కే), కేశవపట్నం గ్రామాల్లో ఎంపీడీవో లక్ష్మణ్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.

సర్వే అడ్డగింత

తాంసి: అర్హులైన వారికి కాకుండా అనర్హులుగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారని ఆరోపిస్తూ బుధవారం గోట్కూరిలో గ్రామస్తులు ఇందిరమ్మ ఇంటి సర్వేను అడ్డుకున్నారు. బుధవారం గ్రామానికి సర్వే చేయడానికి వచ్చిన ఎంపీడీవో మోహన్ రెడ్డిని పంచాయతీ కార్యాలయంలో అడ్డుకున్నారు. ఇళ్లు లేక, ఇళ్లు కూలిపోయిన వారికి కాకుండా ఇతరులకు ఎలా కేటాయించారన్నారు. మళ్లీ కమిటీ ద్వారా సర్వే చేసి అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు భగవాండ్లు, సురేశ్, షరీఫ్, నవీన్ గ్రామస్తులు ఉన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి రాజీనామా

బేల: మండల కేంద్రంలోని మాజీ జెడ్పీటీసీ అక్షిత సతీశ్‌పవార్ కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి రాజీనామా చేశారు. ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు గ్రామీణ ప్రాంతం నుంచి తనను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని, పని చేయడానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేస్తున్నానని, జోగు రామన్నకు రాజీనామా పత్రం అందజేస్తామని పేర్కొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. 2025–26 ఇంటర్ ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ కోర్సుల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇచ్చోడ మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి

కైలాస్‌నగర్: మహాత్మా బసవేశ్వరుడి 892వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రెండు చెక్కులను అందజేశారు.

బేల: మండల కేంద్రంలోని స్థానిక బసవేశ్వర చౌరస్తా వద్ద లింగ బలిజ (వీరశైవ) సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర మహారాజ్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. వీర శైవ సమాజ పెద్ద ఉత్తంరావు, సతీశ్‌పవార్, ప్రమోద్‌రెడ్డి, తేజ్‌రావు, దత్తా నిక్కమ్, సాయిశ్వర్, యోగేష్, దుపాత్రే శివకుమార్, రాజు, వన్కర్ సచిన్, బాలాజీ, వినోద్, నిలేష్ తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర భద్రత వైఫల్యంతోనే ఉగ్రదాడి'

కైలాస్‌నగర్: పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి కేంద్ర ప్రభుత్వ భద్రత వైఫల్యమే కారణమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ సూచించినట్లుగా పార్లమెంట్ ఉభయసభలను వెంటనే సమావేశపర్చి ఉగ్రవాదదాడిపై చర్చించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పాకిస్తాన్ వెళ్లాలనే పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు తగవన్నారు. అనంతరం ఉగ్రవాద దాడికి నిరసనగా పాకిస్తాన్ డౌన్ డౌన్ అనే ఫ్లెక్సీని దహనం చేశారు.

సాయిప్రసాద్ ప్రతిభ



జింక సాయిప్రసాద్

సిరికొండ: విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సిరికొండ గ్రామానికి చెందిన జింక సాయిప్రసాద్ 546 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న సాయిప్రసాద్ టాపర్ గా నిలిచినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

నేరడిగొండలో

నేరడిగొండ: పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా కేజీబీవీ విద్యార్థిని ఆర్థిక 564 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే రెండో స్థానంలో టీడబ్ల్యూఆర్‌జేసీ బుగ్గారం బాలికల పాఠశాలకు చెందిన సీహెచ్. ఆర్థిక 559 మార్కులు సాధించినట్లు ఎంఈవో భూమారెడ్డి తెలిపారు. జెడ్పీఎస్ఎస్ తేజాపూర్, వాంకిడి, కుమారి, ఆశ్రమ పాఠశాలలు వంద శాతం, లఖంపూర్, కుంటాల, కొర్టికల్, కేజీబీవీ నేరడిగొండ, టీడబ్ల్యూఆర్‌జేసీ బుగ్గారం, వడూర్, నేరడిగొండ పాఠశాలలు 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. వడూర్‌లోని టి.ని హారిక 516 మార్కులు, నేరడిగొండ ఆర్.అఖిల 503, తేజా పూర్ లక్ష్మణ్ 508, వాంకిడి సంతోష్ 528, కుమారి పాఠశాలకు చెందిన అనూష 464, లఖంపూర్ ఆశ్రమ పాఠశాల రానుబాయి 544, కుంటాలకు చెందిన శృతి 548, కొర్టికల్‌కు చెందిన సిహెచ్ వినాయక్ 528 మార్కులు సాధించినట్లు తెలిపారు.



ఆర్థిక



సీహెచ్ ఆర్థి

రాజేశ్వరి సత్తా



రాజేశ్వరి

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు చెందిన కల్యాణం రాజేశ్వరి పదో తరగతిలో 559 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. టాపర్‌గా నిలిచిన విద్యార్థినిని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. డాక్టర్ కావడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.



తలమడుగు: బరంపూర్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి: మండలకేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఫలితాల్లో సత్తాచాటారు. మండలంలోని ముత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 27 మందికి 27 మంది పాసయ్యారు. ఇంద్రవెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చోపాడే అక్షర 563, ఆడావ్ అక్షిత 541, సాయిపవన్ 540 మార్కులు సాధించారు. ఇంద్రవెల్లి ఆశ్రమ బాలికల పాఠశాల, కేస్లాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాల, వడగమ్ ఆశ్రమ పాఠశాల, ముత్నూర్ గురుకులం, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కేస్లాపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో తుల్సి 552 మార్కులు, శ్రీలత 552 మార్కులు సాధించారు. ముత్నూర్ గురుకులం పాఠశాలలో ఐశ్వర్య 565 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. స్పందన 563 మార్కులు, సంజీత 558 మార్కులు సాధించారు.



అక్షర



ఐశ్వర్య



స్పందన



సంజీత

గురుకులలో వందశాతం ఉత్తీర్ణత

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో 75 మందికి 75 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో 11 మంది బాలికలు 550కి పైగా, మరో 36 మంది బాలికలు 500లకు పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. 600 మార్కులకు గాను సలోని 576 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, శ్రీవాత్సల్య 569 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, కావ్యశ్రీ 564 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.



సలోని



శ్రీవాత్సల్య



కావ్యశ్రీ

మెరుగైన ఫలితాలు

ఇచ్చోడ: పదో తరగతి ఫలితాల్లో మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు విఘ్నేశ్ 566 మార్కులు, మణికంఠ 558, అంజుకుమార్ 558 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నారాయణ తెలిపారు. గిరిజన గురుకుల బాలికల పాఠశాల, బోరిగామ, కోకస్‌మాన్నూర్ జిల్లా పరిషత్ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు.



విఘ్నేశ్



మణికంఠ



అంజుకుమార్

బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని బజార్‌హత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 47 మంది, ఆదర్శ పాఠశాలలో 81, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 37, కస్తూర్బా పాఠశాలలో 15, జాతర్ల స్పోర్ట్స్ మోడల్ స్కూల్‌లో 29, మాడగూడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 52, దేగామ పాఠశాలలో 28, పిప్రి పాఠశాలలో 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆయా పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. భూతాయి(బి) జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 14 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కిషన్‌గుప్తా తెలిపారు. మండలంలో ఆదర్శ పాఠశాల విద్యార్థినులు అక్షర 563, రితిక 560 మార్కులు సాధించారు.



అక్షర



రితిక

తాంసిలో..

తాంసి: మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్, కేజీబీవీ, గిరిజన ఆశ్రమ పాఠశాల, కప్పర్ల, పొన్నారి, గోట్కూరి జెడ్పీఎస్ఎస్‌తో పాటు ఈదుల్లాసావర్గం గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కప్పర్ల పాఠశాల విద్యార్థిని గిజ్జ అనుశ్రీ 576, సావర్గాం గురుకుల పాఠశాలకు చెందిన ఏ.కీర్తన 575, పొన్నారి పాఠశాలకు చెందిన ఎం.తేజశ్రీ 571 మార్కులు సాధించారు. మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన హైదరాబాద్‌లో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని మిచ్చ సన్విత 584 మార్కులు సాధించింది.



గిజ్జ అనుశ్రీ



కీర్తన

బాలికలే టాపర్లు

బేల: పదో తరగతి ఫలితాల్లో బాలికలే టాపర్లుగా నిలిచారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో (తెలుగు/మరాఠీ మీడియం) 129కు 128 మంది పాసయ్యారు. ఎస్టీ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, సిర్సన్న జెడ్పీహెచ్ఎస్, కోగ్దూర్ జెడ్పీహెచ్ఎస్, చంపెల్లిలో ఎస్టీ బాలికలు ఆశ్రమోన్నత పాఠశాల, సాంగిడి జెడ్పీహెచ్ఎస్‌లలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 350లో 348 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విజ్ఞాన్ ఉన్నత పాఠశాల నుంచి సాహితి రెడ్డి 560మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. సిర్సన్న జెడ్పీహెచ్ఎస్ నుంచి ఉరాడే నేహ 549మార్కులు సాధించి, ప్రభుత్వ పాఠశాలల నుంచి మండల టాపర్‌గా నిలిచింది.



సాహితిరెడ్డి



ఉరాడే నేహ

బోథ్‌లో 99శాతం ఉత్తీర్ణత

బోథ్: పదో తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు సత్తా చాటారు. బోథ్ మండలంలో 99.35 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 623 మంది విద్యార్థులకు 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.తన్విత 575, టి.రిషిక 575, సి.హెచ్. వర్ష 568, కే.సంజన 567, సి.హెచ్.స్పందన 566, డి.అంజలి 566 ఉత్తమ మార్కులు సాధించారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ జి. సంగీత అభినందించారు. 11 సంవత్సరాలుగా గురుకుల పాఠశాల కు వంద శాతం ఫలితాలు వస్తున్నట్లు తెలిపారు.



పి.తన్విత



టి.రిషిక



సి.హెచ్.వర్ష

ప్రైవేట్ పాఠశాలల హవా

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థి సాయికృష్ణ 588 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన చిల్కూరి స్ఫూర్తి 578, చరణ్ 573, సర్వాకాష్ 572, శాన్వి 571, హాసిని, శ్రీహాస్‌రెడ్డి 567 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఎస్ఆర్ విద్యార్థులు యు.వేదిక 581, కె.అక్షరం 578, చందన 578, నక్షత్ర 575, దీపిక 574, శ్రీరామ్‌చరణ్ 573, రేవంత్ శర్మ 570, మనమిత 569, వంశీకృష్ణ 568 మార్కులు సాధించారు. వీరిని పాఠశాల జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.



సాయికృష్ణ శంకర్



ఉత్తమ మార్కులు సాధించిన ఎస్ఆర్ పాఠశాల విద్యార్థులు

తలమడుగులో..

తలమడుగు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఝరిపూనగూడ ఆశ్రమ పాఠశాల, కజ్జర్ల, ఉమ్రీ బాలిక ఆశ్రమ పాఠశాల, మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల, లింగి జెడ్పీఎస్ఎస్ పాఠశాల, పల్లి బి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, లింగి కేజీబీవీ, కుచులపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. లింగి కేజీబీవీ విద్యార్థిని ఎం. శైలజ 563 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. రెండో స్థానంలో మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో మేస్రం కల్యాణి 548 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది.



శైలజ



కల్యాణి

నార్నూర్‌లో..

నార్నూర్: మండలంలోని బాలికల ఆశ్రమ పాఠశాల జామ్‌డా, బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల తాడిహత్నూర్, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల మాన్కాపూర్, బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాల నార్నూర్, కేజీబీవీ పాఠశాల, ఆదర్శ పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల ఉర్దూ/ తెలుగు మీడియం నార్నూర్, జెడ్పీ ఉన్నత పాఠశాల భీంపూర్ 100 శాతం ఫలితాలు సాధించినట్లు ఏంఈవో పవార్ అనిత తెలిపారు. గాదిగూడ మండలంలోని బాలికల ఆశ్రమ పాఠశాల అర్జుని, బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ఝరి, బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల గాదిగూడ, కస్తూర్బా గాంధీ పాఠశాల గాదిగూడలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో మండలంలో 100 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో మనోహర్ తెలిపారు.

భీంపూర్ విద్యార్థుల సత్తా..

తాంసి: మండలంలో 170 మందికి గాను 169 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీంపూర్, పిప్పల్ కోటి, అందర్‌బంద్ ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, అర్లి(టి) పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పిప్పల్ కోటి పాఠశాలకు చెందిన రేండ్ల సంజన, రొడ్డ శిరీషలు 558 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.



సంజన



రొడ్డ శిరీష

గుడిహత్నూర్‌లో..

గుడిహత్నూర్: మండలంలోని జడ్పీఎస్ఎస్ కొల్హారీ, కేజీబీవీ తోషం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుడిహత్నూర్, జడ్పీఎస్ఎస్ మన్నూర్ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలకు చెందిన దోమకొండ శ్రీధర్ 534 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. కేజీబీవీకి చెందిన జి.సాధన 532 మార్కులు సాధించి రెండో ర్యాంకు, జెడ్పీహెచ్ఎస్ మన్నూర్‌కు చెందిన కాంబ్లే జ్ఞానేశ్వర్ 531, జడ్పీహెచ్ఎస్ తోషంకు చెందిన కేంద్రే సోని 531 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు. 375 మంది విద్యార్థులకు 369 మంది 98.40 ఉత్తీర్ణత సాధించారు.




దోమకొండ శ్రీధర్

క్రీడా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని తెలంగాణ క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన ఈ.హర్షిత 532 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలవగా, ఎస్.ఆనంది 531, ఐశ్వర్య 530, ఎస్.వర్షిణి 524 మార్కులతో ప్రతిభ కనబరిచారు.



హర్షిత



ఆనంది

సంక్షిప్త వార్తలు

జిల్లా కలెక్టర్‌కు సన్మానం

ఆదిలాబాద్‌టౌన్: సివిల్ సర్వీస్ డేను పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషాను నేతకానీ మహర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుర్గం శేఖర్ బుధవారం సన్మానించారు. కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మాధస్తూ మహేందర్, ఆడే రఘునాథ్, కావేటి మోహన్, భగవండ్లు శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

'పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరవలేనివి'

ఆదిలాబాద్‌టౌన్: ఉద్యోగ విరమణ అనంతరం పోలీసులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వారు చేసిన సేవలు మరవలేనివని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై రాథోడ్ ప్రకాశ్, హెడ్‌కానిస్టేబుల్ కేంద్ర వెంకట్‌రావులను శాలువాతో సన్మానించారు. సతీసమేతంగా సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ వాహనంలో సాగనంపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు, సీసీ కొండ రాజు, ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాసర అమ్మవారిని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్

కైలాస్‌నగర్: బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అక్షయ తృతీయ పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన మనవరాలికి అక్షరాభ్యాసం చేయించారు.

సైబర్‌క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలి

బజార్‌హత్నూర్: ప్రతి ఒక్కరూ సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత కాల్స్, మెసేజ్ సమాధానం ఇవ్వకూడదని, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని సీఐ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని అందుగూడ గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఘనంగా జగదాంబదేవి విగ్రహ ప్రతిష్టాపన

బోథ్: మండలంలోని ధన్నూర్(కే) గ్రామంలో జగదాంబదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం కనుల పండువగా నిర్వహించారు. వేద పండితులు నమలికొండ సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, మండపారన, ఆహ్వానిత దేవతా హవన కార్యక్రమ నిర్వహణతో పాటు అమ్మవారిని జలాధి, ఫల, పుష్ప, ధాన్యాదివాసం చేశారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

నేరడిగొండ: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్‌టి రమణ అన్నారు. కుమారి గ్రామంలో పిల్లలు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి బుధవారం బహుమతులను అందజేశారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ సహజమే

నేరడిగొండ: ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమేనని లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావు అన్నారు. బుధవారం మండలంలోని లఖంపూర్ బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ ఉత్తమ్‌రావు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించారు. ఆయనను శాలువ, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జోగు రామన్న నోటిని అదుపులో ఉంచుకోవాలి'

కైలాస్‌నగర్: మాజీ మంత్రి జోగు రామన్న నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ హెచ్చరించారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలపై నోరు పారేసుకున్న రామన్నకు వారిని విమర్శించే అర్హత లేదన్నారు. మంత్రులను చర్చకు రమ్మనే ముందు మంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఏం చేశావో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజాపాలనను చూసి ఓర్వలేకనే, మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని విమర్శించారు. మంత్రులతో చర్చకు కూర్చునే అర్హత నీకు లేదని తాను, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి సరిపోతామని ఎద్దేవా చేశారు. మరోసారి ఇలా మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. నాయకులు సంతోష్ రావు, మునిగేల విట్టల్, శ్రీలేఖ, నర్సింగ్, రాజీవ్, రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆత్రం సుగుణ

వీధి కుక్కల బెడద నియంత్రించాలి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో వీధి కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని హ్యాండిక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఒక ప్రకటనలో కోరారు.

మార్కెట్‌లో అక్షయ తృతీయ సందడి

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో అక్షయ తృతీయ సందడి నెలకొంది. బంగారు దుకాణాలతో పాటు విత్తనాల దుకాణాలు జనాలతో కిటకిటలాడాయి. వైశాఖ శుద్ధ తదియ రోజున అక్షయతృతీయను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

నేడు కవి సమ్మేళనం

ఆదిలాబాద్‌టౌన్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మేడే కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఐత్యార ముచ్చట్లు కన్వీనర్ ఉదారి నారాయణ, కోకన్వీనర్ అల్లంపల్లి లక్ష్మీనారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గెజిటెడ్ నం.1లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.